# మెగా జాబ్ మేళా కరపత్రాన్ని ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ

**హాలియా, మార్చి 21 (మనం న్యూస్) :**
నాగార్జున సాగర్ నియోజకవర్గం లో నిరుద్యోగులకు బాసట గా నిలుస్తూ విస్తృత కార్యక్రమాలు నిర్వాహిస్తున్న ఏకే ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో తేదీ:24/03/2023 నాడు హాలియా పట్టణంలో ఆకాంక్ష హై స్కూల్ లో నిర్వహిస్తున్న 'మెగా జాబ్ మేళా' కి సంబంధించిన కరపత్రాన్ని నల్లగొండ జిల్లా ఎస్పీ కె.అపూర్వరావు తన చేతుల మీదుగా ఆవిష్కరించి, అ.ఓ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామీణ నిరుద్యోగ యువత కోసం చేపడుతున్న కార్యక్రమాల ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏకే ఫౌండేషన్ చైర్మన్ కట్టబోయిన అనిల్ కుమార్, నల్లగొండ పట్టణ ఫౌండేషన్ ఇంచార్జ్ కందగట్ల సందీప్ కుమార్ మరియు ఫౌండేషన్ సభ్యులు మన్నెం కోటి తదితరులు పాల్గొన్నారు.








# మనం

## నల్లగొండ

### సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం | 21 | మార్చి | 2023 | పేజీలు :5


## రంజాన్ మాసం ప్రారంభమవుతున్నందున అవసరమైన ఏర్పాట్లను చేపట్టాలి

### – జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**భువనగిరి, మార్చి 21 (మనం న్యూస్):**
పవిత్ర రంజాన్ మాసం ప్రారంభ మవుతున్నందున అవసరమైన ఏర్పాట్లను చేపట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులకు సూచించారు. మంగళవారం నాడు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించబడిన శాంతి సంఘ సమావేశంలో శాంతి సంఘ సభ్యులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వచ్చే రెండు రోజులలో పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమవుతున్నందున ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఈద్గాలు, మసీదుల వద్ద పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని, మంచినీటి సరఫరా సక్రమంగా జరిగేటట్లు చూడాలని, ఏమైనా రిపేర్లు ఉంటే వెంటనే బాగు చేయాలని, వీధిలైట్లు వెలిగేలా చర్యలు తీసుకోవాలని, విద్యుత్ సమస్యలు లేకుండా సరఫరాలో అంతరాయం ఉండరాదని ఆదేశించారు.గ్రామపంచాయతీలలో మసీదుల వద్ద తాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ పక్కాగా ఉండేలా జిల్లా పంచాయతీ అధికారి ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు ఆలేరు నియోజకవర్గం సంబంధించి రెండు లక్షల రూపాయల నిధులు, 1000 గిఫ్ట్ ప్యాకెట్లు, భువనగిరి నియోజకవర్గానికి సంబంధించి 3 లక్షల రూపాయల నిధులు, 1500 గిఫ్ట్ ప్యాకెట్లు మంజూరయ్యాయని తెలిపారు. కమిటీ సమావేశంలో పలువురు శాంతి సంఘ సభ్యులు రంజాన్ మాసంలో తీసుకోవాల్సిన చర్యలపై ప్రస్తావించారు.శాంతి సంఘ సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, రెవెన్యూ డివిజనల్ అధికారులు భూపాల్ రెడ్డి, కె.వి. ఉపేందర్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. ఉపేందర్ రెడ్డి, అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ వెంకటరెడ్డి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి యాదయ్య, జిల్లా ఎక్సైజ్ అధికారి నవీన్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి సునంద, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ మల్లికార్జునరావు, మునిసిపల్ కమిషనర్లు, కలెక్టరేట్ సూపరింటెండెంట్, నాగలక్ష్మి, శాంతి సంఘం సభ్యులు బట్టు రామచంద్రయ్య, పోత్నక్ ప్రమోద్ కుమార్, తోట భానుప్రసాద్, బర్రె జహంగీర్, కొలుపుల అమరేందర్, దేవప్రసాదరావు, శ్రీనివాస్, ఎండి షరీఫ్, శ్రీశైలం, చంద్రశేఖర గౌడ్, అశోక్, రాజు, సి.హెచ్.అశోక్, అతహర్, ఇమ్రాన్ , శోభన్ బాబు, ఎం.డి.వాసీం, రాజేందర్, అధికారులు పాల్గొన్నారు.



## స్త్రీనిధి రుణాల రికవరీ విషయంలో ఏ మాత్రం నిర్లక్ష్యం చేయవద్దు

### – సమీక్షా సమావేశం లో కలెక్టర్ వినయ్ కృష్ణా రెడ్డి



**నల్లగొండ, మార్చి 21 (మనం ప్రతినిధి) :**
స్త్రీ నిధి రుణాల రికవరీ విషయంలో ఏ మాత్రం నిర్లక్ష్యం చేయవద్దని జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణా రెడ్డి క్షేత్రస్థాయి సిబ్బందిని ఆదేశించారు.మంగళవారం కలెక్టర్ కార్యాలయం ఉదయాదిత్య భవన్ సమావేశ మందిరంలో సెర్పుకు సంబంధించిన డి.పి.ఎం.లు, ఎ.పి.ఎం.లు, సి.సి.లు, స్త్రీనిధి సిబ్బందితో స్త్రీనిధి, బ్యాంకు లింకేజీ, పి.ఎం.ఎఫ్.ఎం.ఇ., ఫార్మ్,నాన్ ఫార్మ్, ఐ.బి. ఇనిస్ట్యూషన్ బిల్డింగ్, డి.పి.ఆర్., తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, స్త్రీనిధి ఋణాల నగదు రికవరీ చేసేందుకు ఉన్నతాధికారులు శ్రీకారం చుట్టినందున క్షేత్రస్థాయి సిబ్బంది తగు చర్యలు తీసుకుని వేగంగా రికవరీ చేయాలని ఆయన తెలిపారు. స్త్రీనిధి గ్రూప్ సభ్యులతో సమావేశాలు నిర్వహించి, స్త్రీనిధి గ్రూపు సభ్యులలో ఇప్పటి వరకు తీసుకున్న రుణం ఎంత, ఎంతమొత్తం రుణం కట్టారు? ఇంకా ఎంత రుణం కట్టాలన్న విషయాలు తెలుసుకుని పూర్తి వివరాలను ఎప్పటికప్పుడు డి.ఆర్.డి.ఓ.కు పంపించాలని ఆయన కోరారు. రుణాల వసూలు చేస్తుండటంతో ఇతర గ్రూపుల్లోని సభ్యులు కూడా అప్రమత్తమై వారు కూడా రికవరీకి సహకరిస్తారని ఆయన తెలిపారు. ముఖ్యంగా గ్రామస్థాయిలో సి.సి.లు, ఎ.పి.ఎం.లు, ప్రముఖ పాత్ర వహించాలని, అదే విధంగా సి.సి. నుండి డి.ఆర్.డి.ఓ. వరకు అందరు కలిసికట్టుగా సమన్వయంతో పని చేసి రికవరీ ఎక్కువ మొత్తంలో జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. అడవి దేవుల పల్లికి ప్రత్యక్షంగా వెళ్లి అక్కడి పరిస్థితులపై చర్చించి తనకు పూర్తి సమాచారం అందజేయాలని కలెక్టర్ డి.ఆర్.డి.ఓ.ను ఆదేశించారు.ఈ సమావేశంలో డి.ఆర్.డి.ఓ. కాళిందిని,స్త్రీనిధి జోనల్ మేనేజర్ అనంత కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# దేశశాంతి దైవదర్శనకై సైకిల్‌యాత్ర

### – హుజూర్‌నగర్‌కు చేరుకున్న సైకిల్‌యాత్ర

**హుజూర్‌నగర్,మార్చి21(మనంన్యూస్):**
దేశం శాంతియుతంగా ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుతూ కర్ణాటక రాష్ట్రం రాయచూర్ జిల్లా సింధూరు పట్టణానికి చెందిన విజయగోపాల్‌కృష్ణ సైకిల్ యాత్ర చేస్తున్నారు. మార్చి 11-2022న ప్రారంభమైన ఈ సైకిల్ యాత్ర ఇప్పటి వరకూ 11రాష్ట్రాలు తిరిగి మంగళవారం హుజూర్‌నగర్ పట్టణానికి చేరుకుంది. విషయం తెలుసుకున్న షిర్డీ సాయిబాబా దేవాయల అధ్యక్షులు త్రిపురమల్ల అంజయ్య, ప్రధాన కార్యదర్శి, కౌన్సిలర్ ఒరుగంటి నాగేశ్వర్‌రావులు సైకిల్ యాత్రికుడు విజయగోపాల కృష్ణను స్థానిక సాయిబాబా దేవాలయం దర్శనం చేయించి శాలువ పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా యాత్రికుడు మాట్లాడుతూ.... ఇప్పటి వరకు కర్ణాటక, మహారాష్ట్ర, గుజరాత్, మధ్యప్రదేశ్, ఉత్తర్‌ప్రదేశ్, ఢిల్లీ, పంజాబ్, హర్యానా, రాజస్థాన్, తమిళనాడు, కేరళ, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో యాత్ర చేశానని, వెళ్ళిన ప్రతి చోట మంచి స్పందన వస్తుందని, హుజూర్‌నగర్ నుండి కోదాడ మీదుగా విజయవాడ అక్కడి నుండి భద్రాచలం సైకిల్ చేయనున్నట్లు యాత్రికుడు విజయగోపాలకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో వట్టికూటి శ్రీనివాస్, కేవి చలపతిరావు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**గుండాల, మార్చి 21 (మనం న్యూస్) :**
గుండాల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం రోజున యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఫామెల సత్పతి ఆకస్మిక తనిఖీ చేశారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఆరోగ్య మహిళా కార్యక్రమం పై ఎంతమంది రోగులను పరీక్షించారు వారి నుంచి పరీక్షలు ఎన్ని చేశారు వాటి ఫలితాలు ఎంతమందికి అందాయని వివరాలు వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే బాధ్యులపై చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన రికార్డులను పరిశీలించారు సమాచారం తెలుసుకున్న ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్ జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి ఖలీల్ ఆరోగ్య కేంద్రానికి చేరుకొని మండల కేంద్రానికి 108 వాహనాన్ని ఏర్పాటు చేయాలని కలెక్టర్కు విన్నవించుకోగా సానుకూలంగా స్పందించారు అనంతరం పాచిల్ల గ్రామ నర్సరీలను కలెక్టర్ పరిశీలించి ప్రతి నర్సరీకి షెడ్ నెట్ ఏర్పాటు చేసి ప్రతిరోజు మొక్కలకు నీరు పోయాలని కలుపు మొక్కలు నర్సరీ చుట్టుప్రక్కల శుభ్రంగా ఉండాలని ఫీల్ అసిస్టెంట్లను పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ జ్యోతి ఎంపీడీవో శ్రీనివాస్ వైద్యాధికారి హైమావతి ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



# కృష్ణవేణి టాలెంట్ స్కూల్ గుర్తింపు రద్దుచేసి యాజమాన్యం పై ఫోక్సో కేసు నమోదు చేయాలి

**– కొడారి వెంకటేష్**

**భువనగిరి, మార్చి 21 (మనం న్యూస్) :** బాలికలను లైంగిక వేధింపులకు గురి చేసిన, భువనగిరి పట్టణం లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ గుర్తింపు రద్దుచేసి యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా పేరెంట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కొడారి వెంకటేష్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన జిల్లా కలెక్టర్, జిల్లా పోలీసు అధికారి, జిల్లా బాలల పరిరక్షణ కమిటీ కి ఆయన వేరువేరుగా వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా కొడారి వెంకటేష్ మాట్లాడుతూ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ యాజమాన్యం బాలల హక్కులకు భంగం కలిగించే విధంగా ప్రవర్తించడం, బాలికలను లైంగిక వేధింపులకు గురి చేయడం పరిపాటిగా మారిందని ఆయన అన్నారు. గతంలో చౌటుప్పల్ మండల కేంద్రము లో ఇలాంటి దుచ్చర్యలకు పాల్పడిన, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ ప్రజల చేతిలో దెబ్బలు తిన్నారని ఆయన గుర్తు చేశారు. భువనగిరి కృష్ణవేణి టాలెంట్ స్కూల్ గుర్తింపు రద్దుచేసి, విద్యార్థులను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని, కరస్పాండెంట్ పై పోక్సో కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ వ్యాప్తంగా ప్రతి నెల మూడవ శనివారం జరగాల్సిన పేరెంట్స్, టీచర్స్ మీట్ లో కేవలం పదవతరగతి పేరెంట్స్ తో మాత్రమే సమావేశం జరిపించడం, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో పనిచేస్తున్న టీచర్లను కూడా లైంగిక వేధింపులకు గురిచేయడం, విద్యార్థుల వాష్ రూమ్ లోని దృశ్యం అగుపించే విధంగా సీ సీ కెమెరాలు ఏర్పాటు చేసి చూడడం, ఆలస్యంగా పాఠశాలకు వచ్చిన విద్యార్థులను విపరీతంగా కొట్టడం లాంటి చర్యలకు



పాల్పడుతున్న కరస్పాండెంట్ రఘు వెంకట సురేష్ పై పోక్సో కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# మర్రిగూడ నూతన ఎస్ఐగా డి. హరీష్ రెడ్డి

**మర్రిగూడ, మార్చి 21 (మనం న్యూస్):**




మర్రిగూడ నూతన ఎస్ఐగా డి.హరీష్ రెడ్డి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన ఇంతకు ముందు నాంపల్లి ఎస్ఐగా విధులు నిర్వహించారు. ఇక్కడ విధులు నిర్వహించిన ఎస్సై సైదా బాబు బదిలీపై జిల్లా హెడ్ క్వార్టర్స్ కు వెళ్లారు. ఈ సందర్భంగా నూతన ఎస్ఐ మాట్లాడుతూ మండల ప్రజలు లా అండ్ ఆర్డర్ కు సహకరించాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాటుపడకూడదని ఏలాంటి సమస్యలు ఉన్న నేరుగా నా వద్దకు తీసుకురావచ్చని ప్రజలకు సూచించారు.

# దుర్గంధ స్థితిలో మురికి కాలువ

**– పాత ఎస్సీ కాలనీలో దారుణం**

**మునుగోడు, మార్చి 21 (మనం న్యూస్) :**



దుర్గంధ స్థితి మురికి కాలువ ప్రాంతంలో దారుణంగా బ్రతుకుతున్నావంటూ ఎమ్మార్పీఎస్ పట్టణ మాజీ అధ్యక్షులు పోల వెంకటేశ్వర్లు అన్నారు. మునుగోడు మండల కేంద్రంలోని పాత ఎస్సీ కాలనీలో దాదాపు 300 నుంచి 400 జనాభా నివాసం ఉంటున్నారు. ఈ కాలనీకి ప్రధాన మురికి కాలువ ఇదేనని అన్నారు. అట్లాంటి మురికి కాలువ ఆర్ అండ్ బి రోడ్డు క్రింది భాగం నుంచి మురికి నీరు పై భాగంలో ఉన్నటువంటి కాలువలో కలవలసి ఉందని తెలిపారు. కానీ రోడ్డు సమాంతరంగా లేక మురికి నీరు కాలనీలో నిల్వ ఉండవలసిన పరిస్థితి దాపురించిందన్నారు. మురికి నీరు పై వాలిన దోమలు ఈగల వల్ల ఇక్కడ ప్రజలు అనారోగ్య పరిస్థితులకు పాల్పడుతున్నారని సర్పంచ్ మిర్యాల వెంకన్నకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మంగళవారం సర్పంచ్ వెంకన్న పాత ఎస్సీ కాలనీలోని మురికి కాలువ ను పరిశీలించి త్వరలోనే సమస్య పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ పందుల లింగస్వామి, పందుల లింగస్వామి, మేడి సైదులు, పందుల అశోక్ కుమార్ తదితరులు ఉన్నారు.

# ఆంజనేయ స్వామికి ఆకు పూజ..

**– స్వామివారి నిత్య రాబడి 16,27,680...**

**యాదగిరిగుట్ట, మార్చి 21 (మనం న్యూస్ ):** ఏకశికర వాసుడి సన్నిధిలో కొలువుదీరిన క్షేత్రపాలకుడు ఆంజనేయ స్వామికి మంగళవారం ఆకు పూజ, స్వామివారికి నిత్యారాధనలు శాస్త్రక్తంగా కొనసాగాయి. కొండపైన విష్ణు పుష్కరిణి వద్ద ఆంజనేయ స్వామిని అర్చక స్వాములు వేదమంత్రాలతో పంచామృతాభిషేకం చేసిన పూజారులు సింధూరం వివిధ రకాల పూలవమాలతో అలంకరించారు. ఆంజనేయుడికి సహస్రనామ పఠణాలతో నాగవల్లి దళార్చనలు నిర్వహించారు. ప్రధానాలయంలోని స్వయంభులను సుప్రభాతంతో మేల్కొల్పి నిజాభిషేకము అష్టభుజి అంతర్ ప్రకారమండకంలో సుదర్శన నరసింహ హోమం, నిత్య తిరుకల్యాణ పర్వాలు ఆగమశాస్త్ర రీతిలో కొనసాగాయి. కొండపైన అనుబంధ ఆలయం శివాలయంలో రామలింగేశ్వర స్వామికి ముఖమండపం లోని స్పటికమూర్తులకు నిత్య పూజలు శైవాగమ పద్ధతిలో కొనసాగాయి. అనుబంధ ఆలయం పాత గుట్ట శ్రీ



లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో నిజాభిషేకము నిత్యర్చనలు శాస్త్రోక్తంగా పూజారులు నిర్వహించారు........ స్వామివారి నిత్య రాబడి 16,27,680.......... యాదగిరిగుట్ట దేవస్థానముకు వివిధ శాఖల నుండి వచ్చిన ఆదాయం 16,27,680 వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

# ఆవుల మందపై దూసుకెళ్లిన ట్రావెల్స్ బస్సు

**– బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు**

**వేములపల్లి, మార్చి 21 (మనం న్యూస్) :** ఆవుల మందపై ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు దూసుకెళ్లి ఆరు ఆవులు మృతి చెందిన సంఘటన మండలంలోని బుగ్గబావిగూడెం గ్రామ శివారులో గల నార్కెట్ పల్లి అద్దంకి రహదారిపై మంగళారం ఉదయం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చందంపేట మండలం కంబాలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని బండమీద తండాకు చెందిన రామావత్ రాము మరి కొంతమంది రైతులు తమ ఆవుల మందను కుక్కడం నుండి మిర్యాలగూడ వైపు మేత కొరకు రోడ్డుపై తరలిస్తుండగా అదే సమయంలో చెన్నై నుండి భారతి ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు గ్రామ శివారులో అతివేగంగా వస్తూ ఆవులమందుపై దూసుకెళ్లింది అన్నారు. ఈ సంఘటనలు అక్కడికక్కడే 8 ఆవులు మృతి చెందగా, మరో 6 ఆవుల






గాయపడ్డాయి దీనితో బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పశువైద్యాధికారి సందీప్ తో పంచినామని నిర్వహించారు. విషయం తెలుసుకున్న మిర్యాలగూడ డి.ఎస్.పి వెంకటగిరి సిఐ సత్యనారాయణ సంఘటన స్థలాన్ని పరిశీలించి ప్రమాద వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు బాధితులను పరామర్శించారు న్యాయం జరిగేలా చూస్తానని మన ధైర్యం కల్పించారు. సంఘటనా స్థలంలో స్థానిక సర్పంచ్ అని రెడ్డి నాగలక్ష్మి శ్రీనివాస్ రెడ్డి ,సర్పంచ్ చిర్ర మల్లయ్య యాదవ్ తదితరులు ఉన్నారు.

# లక్ష్మీ పుష్కరిలో స్నానం చేస్తూ యువకుడు మృతి



**యాదగిరిగుట్ట, మార్చి 21 (మనం న్యూస్ ):** యాదగిరిగుట్ట దేవస్థానం కొండ కింద లక్ష్మీ పుష్కరణలో మంగళవారం పుణ్యస్నానం కోసం వెళ్లిన భక్తుడు మౌలాలి (19 ) మృతి చెందాడు. పోలీసులు భక్తులు తెలిపిన వివరాల ప్రకారం వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం అమరచింతల గ్రామానికి చెందిన మౌలాలి 19 మృతి చెందాడని, సోమవారం సాయంత్రం తన తల్లితో పాటు యాదగిరిగుట్టకు వచ్చిన భక్తులు, మంగళవారం కొండకింద లక్ష్మీ పుష్కరణలో స్నానం చేస్తుండగా ఫిట్స్ రావడంతో మృతి చెందాడని తెలిపారు. లక్ష్మీ పుష్కరణలో యువకుడు మృతి చెందిన అనంతరం పుష్కరణలోకి ఎవరు వెళ్లకుండా తాళం వేసిన ఆలయ అధికారులు.

# మహిమాన్విత రేణుక ఎల్లమ్మ దేవాలయాన్ని దర్శించుకున్న మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధా

**యాదగిరిగుట్ట, మార్చి 21 (మనం న్యూస్):**



యాదగిరిగుట్ట మండలం లోని కాచారం గ్రామంలో మహిమాన్విత కైలాసపురం శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయౌ లో పాల్గునమాసం అమావాస్య మంగళవారం అమ్మవారి పూజ కైంకర్యలలో యాదాద్రి మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధాహేమోదర్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఆధ్వర్యంలో అమ్మవారి పూజా కార్యక్రమాలు విశేషంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యాదాద్రి మున్సిపల్ చైర్మన్ ను సన్మానించి, ఉగాది సందర్భంగా 2023 గంటల పంచాంగాన్ని డాక్టర్ వంగపల్లి అంజయ్య గురుస్వామి అందజేశారు. ఈ సందర్భంగా యాదాద్రి మున్సిపల్ చైర్మన్ సుధా హేమేందర్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక భక్తి చింతన అలవర్చుకోవాలని దీంతో మనశ్శాంతి కలుగుతుందని అన్నారు. కైలాసపురంలో వెలసిన అమ్మవారు శ్రీ రేణుక ఎల్లమ్మ వారి ఆశీర్వాదాలు ప్రజలకు అదేవిధంగా ప్రజలకు అదేవిధంగా యాదాద్రి జిల్లా ప్రజలకు అదేవిధంగా ఈ కాచారం గ్రామస్తులందరికి అమ్మవారి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. కరోనా లాంటి మహమ్మారి, సీజనల్ వ్యాధులు కూడా ప్రబలకుండా ఉండాలని కైలాసపురంలోని శ్రీరేణుక ఎల్లమ్మ అమ్మవారిని వేడుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాచకొండ శ్రీనివాస్.సిద్దిపేట్ డాక్టర్ పరశురాం. సతీష్ గారులు శ్రీనివాస్ భక్తులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 5 న చలో పార్లమెంట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



**భూదాన్ పోచంపల్లి, మార్చి 21 (మనం న్యూస్):**ఏప్రిల్ 5వ తేదీన చలో పార్లమెంట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం పోచంపల్లి మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి సిఐటియు మండల కన్వీనర్ మంచాల మధు అన్నారు మంగళవారం రోజున ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పోచంపల్లి పట్టణ కేంద్రంలో పెద్దన్న భవనంలో సమావేశం నిర్వహించి జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతి ఒక్కరు ప్రతిఘటించాలని అన్నారుగా కేంద్ర బిజెపి ప్రభుత్వం గత 8 సంవత్సరాలుగాదేశంలో అమలు చేస్తున్న కార్పొరేట్ మతోన్మాద అనుకూల దానాలను రైతు కార్మిక ప్రజా విధానాలను తక్షణమే నిర్మించుకోవాలని వారు అన్నారు కార్మిక హక్కులు కార్మిక చట్టాల రక్షణ నాలుగు లేబర్ కోర్స్ పద్దు విద్యుత్ సవరణ బిల్లు 2022 ఉపసంహారణ మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి బడ్జెట్ కేటాయింపులు పని దినాలను 200 కుప్పించి కనీస వేతనం 600 నిర్ణయించాలని ధరల పెరుగుదలను నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని రైతురు పండించే అన్ని ఉత్పత్తులకు కనీసం మద్దతు ధర నిర్ణయించి కొనుగోలు గ్యారెంటీ చేయాలని కేసారి కేంద్ర ప్రభుత్వం రుణమాఫీ చేయడం వారందరికీ పెన్షన్ అమలు చేయాలని ప్రభుత్వరంగ సంస్థలను కాపాడాలని వారు అన్నారు ప్రజా పంపిణీ వ్యవస్థ విస్తీర్ణం చేసి చేయాలని మోడీ ప్రభుత్వ కార్పెట్ సంస్థ కనుక్కోల విధానాల వల్ల కార్మికులు రైతులు కార్మికుల ప్రయోజనాలు తీవ్రంగా దెబ్బతింటున్నాయని దేశ రైతంగం పైగా చేసిన సమరశీల పోరాట దాటికి కేంద్ర ప్రభుత్వం మూడు వ్యవసాయ చట్టాలను ప్రకటించి సంవత్సరం దాటింది అయినా దొడ్డి దారిన అవే విధానాలను ఏకపక్షంగా అమలు చేస్తుందని విదేశీ స్వదేశీ బహుళ జాతి సంస్థల ప్రయోజనాల కోసం కార్మికులను కట్టు బానిసలుగా మారుస్తుందని దేశంలో వ్యవసాయ పారిశ్రామిక సేవ రంగాలు సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నప్పటికీ మోడీ సర్కారుకు పట్టడం లేదని పేదరికం నిరుద్యోగం ద్రవయోల్బణం తీవ్ర సమస్యలుగా దేశ ప్రజలను పట్టిపీడిస్తున్నాయని దేశంలో బిజెపి పాలన అధ్వానంగా తయారయ్యిందని స్వార్థ రాజకీయాల ప్రయోజనాల కోసం దేశ ప్రజల్లో మత విద్వేశాలను రెచ్చగొడుతుందని భారత రాజ్యాంగ మనుగడకే ప్రశ్నార్థకంగా మారిందని విరంకుశ నియంతృత్వ పాలన కొనసాగుతుందని ప్రజాస్వామ్యానికి ముప్పు ఏర్పడిందని దేశానికి వెన్నుముకగా ఉన్న రైతు పారిశ్రామిక ప్రగతి సంపద సృష్టిలో రేయింబ వాళ్లు చెమట ఉడుస్తున్న కార్య కష్టజీవుల డిమాండ్లను పరిష్కరించాలని ఏప్రిల్ నెల ఐదవ తేదీ నాడు పార్లమెంట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు రైతు సంఘం నాయకులు గూడూరు బుచ్చిరెడ్డి నెల కంటి జంగయ్య వసంత అంజి నరసింహ పాండు రంగ రెడ్డి జనార్ధన్ రెడ్డి బుచ్చిరెడ్డి తదితరులు పాల్గన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్షంలో భాగంగా మిల్లెట్స్ వంటల కార్యక్రమం

**త్రిపురారం, మార్చి 21 (మనం న్యూస్) :**



ఈ రోజు త్రిపురారం మండలం కేంద్రం లోని అంగన్వాడీ కేంద్రం లో పోషణ పక్షం లో భాగంగా మిల్లెట్స్ తో వంట లు కార్యక్రమం చేయడం జరిగింది జీవన శైలి లో మిల్లెట్స్ ప్రాముఖ్యత గురించి వివరించారు చిరుధాన్యాల వల్ల చాలా పోషకాలు లభిస్తాయి అని తెలియచేయడం జరిగింది ఈ కార్యక్రమం లో త్రిపురారం ఎంపీపీ అనుముల పాండమ్మా శ్రీనివాస్ రెడ్డి, సూపర్ వైజర్ ఫరిదా బేగం, గ్రామస్థులు పాఠశాల ఉపాధ్యాయులు అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

# పోచంపల్లిలో సినిమా సందడి

**భూదాన్ పోచంపల్లి, మార్చి 21 (మనం న్యూస్):**



భూదాన్ పోచంపల్లి మున్సిపల్ కేంద్రంలోని ముక్తాపూర్ గ్రామంలో చెన్నకేశవ స్వామి దేవస్థానంలో ఏ ఎమ్ జాతి కృష్ణ దర్శకత్వంలో నిర్మిస్తున్న రూల్స్ రంజన్ చిత్రంలోని పాటను చిత్రీకరించడం జరిగింది ఈ పాటలో సినిమా హీరో కిరణ్ అబ్బవరం హీరోయిన్ డీజే టిల్లు ప్రేమ్ నేహా శెట్టి సందడి చేయడం జరిగింది. ఈ షూటింగ్ చూడడానికి గ్రామస్తులు పెద్ద సంఖ్లో వచ్చి తిలకరించడం జరిగింది.

## విద్యా వ్యవస్థ అభివృద్ధికీ పెద్దపీట: ఎమ్మెల్యే రవీంద్రకుమార్



**చింతపల్లి మార్చి 21(మనం న్యూస్):** విద్యా వ్యవస్థ అభివృద్ధికీ సీఎం కేసీఆర్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. నల్గొండ జిల్లా దేవరకొండ పట్టణంలోని గాంధీనగర్ ప్రభుత్వ మండల పరిషత్ పాఠశాలల్లో రూ.3.54 లక్షలతో మన ఊరు–మున బడి మొదటి విడత కార్యక్రమంలోభాగంగా మంగళవారం ప్రారంభించారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ....విద్యార్థుల సంక్షేమాని నిరంతరంకృషి చేస్తూ విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాల్లో నాణ్యమైన విద్యనందించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడానికి కృషిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ ఛైర్మన్ అలంపల్లి నరసింహ, రైతు బంధు అధ్యక్షుడు శిరందాసుకృష్ణయ్య, కమీషనర్ వెంకటయ్య, ఎంఈవో మాత్రు నాయక్, కౌన్సిలర్లు మల్లీశ్వరి, శ్రీశైలం, తౌఫిక్, ఖాద్రీ, ఇలియాస్, పొన్నబోయిన సైదులు, మహమ్మద్ రైస్, బొడ్డుపల్లి కృష్ణ, పొట్ట మధు, జెల్లా అంజీ, ఎస్ఎంసీ ఛైర్మన్ వెంకటయ్య పాల్గొన్నారు.

## సీఎం సహాయానిధి చెక్కు అందజేత

### .....సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి



**చింతపల్లి మార్చి 21(మనం న్యూస్):** చింతపల్లి మండలంలోని మధనాపురం గ్రామానికి చెందిన జల్లల లింగంకు సీఎం సహాయానిధి ద్వారా మంజూరైన రూ.30500 చెక్కును మంగళవారం బీఆర్ఎస్ జిల్లా నాయకులు ఉడుత అక్రం యాదవ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సీఎం కేసీఆర్ ప్రభుత్వ హయంలో అన్నీవర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించుటకు ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ కృషి చేయడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలోని ప్రజలకు సంక్షేమ పథకాలు అందించుటకు పట్టుదలతో ముందుకు వెళ్తున్నారని ధీమా వ్యక్తం చేశారు. అర్హులైన వారందరూ సీఎం కేసీఆర్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన సంక్షేమపథకాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మిషన్‌భగీరథ పథకం ద్వారా ప్రజలకు రక్షిత నీరు, కల్యాణలక్ష్మీ, షాదీముబారక్, వితంతువు, వికాలంగుల, వృద్ధులకు పింఛన్ బృతి కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖాధ్యక్షుడు డి.రాజు, వి.సుదర్శన్, డి.శివరాజ్, పి.రాజు, పోలే పెద్దయ్య, పి.అక్రం, పద్మకార్, జల్లల వెంకటయ్య పాల్గొన్నారు.

## ధరావత్ పంతు నాయక్ పార్థివ దేహానికి నివాళులర్పించిన మోహన్ నాయక్



**నాగార్జునసాగర్, మార్చి 21 (మనం న్యూస్) :**

మండలంలోని రంగుండ్ల గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి ధరావత్ పంతు నాయక్ అనారోగ్యంతో మృతి చెందినారు వారి పార్థివ దేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చిన ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం పట్టణ అధ్యక్షుడు రమావత్ మోహన్ నాయక్.వీరి వెంట ధరావత్ మంగతా నాయక్, చందు నాయక్ జోహార్ నాయక్ కిషన్ నాయక్ ధరావత్ లచ్చిన నాయక్ భానుచందర్ నాయక్, రాజు నాయక్,కమ్లి బాయ్,లలితా బాయ్,తదితరులు పాల్గొన్నారు.

# పదవతరగతి ప్రత్యేక తరగతులు తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**– విద్యార్థుల ప్రిపరేషన్ను అడిగి తెలుసుకున్న కలెక్టర్**

**నల్లగొండ, మార్చి 21 (మనం ప్రతినిధి) :** పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు తక్కువ సమయం ఉన్నందున,ప్రత్యేక తరగతులలో ఉపాధ్యాయులు బోధించిన అంశాలు విని శ్రద్ద గా చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని జిల్లా కలెక్టర్ టి.వినయ్ క్రిష్ణా రెడ్డి అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ నల్గొండ పట్టణం లో అర్.పి.రోడ్డు లో ఉన్న ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ను తనిఖీ చేసి పదవ తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం ఒంటి గంట నుండి సాయంత్రం 4.30 గంటల వరకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థినులతో మమేకమై పరీక్షలకు ఏ విధంగా సన్నద్ధం అవుతున్నారు. ప్రశ్న పత్రాలు ఏ విధంగా వస్తాయి.ప్రశ్నల కు ఛాయిస్ వుంటుందా తదితర విషయాలు అడిగి వారు చెప్పిన సమాధానాలతో సంతృప్తి చెందారు.తరగతి గది లో శ్రద్ధగా ఉపాధ్యాయులు చెప్పినా



విషయాలు వింటూ చదివి నోట్ చేసుకోవాలని అన్నారు తల్లి దండ్రులు తమ పై వుంచిన నమ్మకం నిల బెట్టుకుని పరీక్షలలో మంచి మార్కులు సాధించాలని కలెక్టర్ సూచించారు.కలెక్టర్ వెంట ఎం. ఈ ఓ నర్సింహ,జిల్లా కామన్ బోర్డ్ సెక్రెటరీ కె.శ్రీనివాస్ లు ఉన్నారు.

# సమీకృత నాన్ వెజ్ మార్కెట్ పనులను పరిశీలించిన కలెక్టర్

**భువనగిరి, మార్చి 21 (మనం న్యూస్):** మంగళవారం నాడు భువనగిరి పట్టణంలో నూతనంగా నిర్మించిన జిల్లా గ్రంథాలయం, సమీకృత వెజ్ నాన్ వెజ్ మార్కెట్, పట్టణ నిరాశ్రయుల భవనం పనులను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారీ పరిశీలించారు. త్రీడీ పెయింటింగ్, సుందరికరన పనులు 15 రోజులలో పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డిని ఆదేశించారు.



# ఆడపిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాల గురించి మాట్లాడని మంత్రి లిక్కర్ స్కామ్ విచారణ పొందుతున్న కవిత గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉంది

**– ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు దండు నరేష్**

**భువనగిరి, మార్చి 21(మనం న్యూస్):** తెలంగాణ ఆడపిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను పట్టించుకోని మంత్రి శ్రీనివాస్ గౌడ్ లిక్కర్ స్కామ్ లో ఉన్నటువంటి వారి గురించి మాట్లాడం విడ్డురంగా ఉందని భువనగిరి పట్టణ ఐ న్ టి యు సి అధ్యక్షులు దండు నరేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తెలంగాణలో ఆడ పిల్లలపై జరుగుతున్న అత్యాచార, అఘాయిత్యాల గురించి మాట్లాడని మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఈరోజు లిక్కర్ స్కామ్ లో విచారణ పొందుతున్న ఎమ్మెల్సీ కవిత గురించి మాట్లాడడం తెలంగాణ ఆడ బిడ్డల ఆత్మాభిమానం దెబ్బ తీసిన విధంగా ఉన్నటుగా అనిపిస్తుందని, ఈ తెలంగాణలో ఒక కల్వకుంట్ల కవిత ఒక్కరే తెలంగాణ ఆడపడుచుగా భావిస్తున్న మంత్రి శ్రీనివాస్ గౌడ్ కు నాలుగున్నర కోట్ల ప్రజలలో తెలంగాణ ఆడ పడుచులు గుర్తులేరా అని, తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలా పాత్ర పోషించిన సంగతి మర్చిపోయి దొరగారి దొడ్లో బానిసగా మాట్లాడటం ఏమిటని అన్నారు. గత కొన్ని రోజులుగా డాక్టర్ చదువుతున్న విద్యార్థిని ఘటన గురించి మాట్లాడని మంత్రి ఈరోజు బడుగు బలహీన వర్గాల మంత్రి అని అనుకోవడం సిగ్గు చేటని, ఇప్పటికి అయినా తప్పును తప్పుగా భావించి మాట్లాడాలని లేకుంటే రాబోయే రోజుల్లో యావత్ తెలంగాణ ప్రజలు తగిన గుణపాఠం చేపుతారని అన్నారు.



# అందత్వ నిర్మూలనకే కంటివెలుగు కార్యక్రమం

**హుజూర్‌నగర్ ,మార్చి21(మనంన్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటివెలుగు –2వ విడత కార్యక్రమాన్ని పట్టణంలోని 27వ వార్డులో మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వర్‌రావు వార్డు కౌన్సిలర్ యరగాని గుర్వయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశంలోనే ప్రథమ స్థానంలో ఉన్నాయని కంటి వెలుగు కార్యక్రమం ద్వారా 8సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లల నుండి వృద్దుల వరకు ఎటువంటి దృష్టిలోపం ఉన్న ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి వారికి అవసరమగు శస్త్రచికిత్స, కళ్ళా అద్దాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతిఒక్కరూ కంటివెలుగు శిభిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ యరగాని శ్రీనివాస్, కౌన్సిలర్లు జక్కుల శంభయ్య, అమర బోయిన గంగరాజు, యరగాని సత్యనారాయణ, ఎల్లయ్య, రమేష్, మండల వైద్యాధికారి డా. సన, కంటి వెలుగు వైద్యాధికారి డా. సృజన, హెచ్ఈవో ప్రభాకర్, ఆప్తమెట్రిస్ట్ స్వాతి, డీఈవో పావని, ఏఎన్ఎం కవిత, ఆశాలు సుశీల, జ్యోతి, ఉష, వెంకటరమణ, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు. కరక్కాయలగూడెంలో.... మండల పరిధిలోని కరక్కాయలగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన కంటివెలుగు శిభిరాన్ని ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ ప్రారంభించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటివెలుగు శిభిరంలో దృష్టిలోపం ఉన్న ప్రతిఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది డా. మంగ, శ్రీనివాస్, ఎంపీటీసీ మచ్చ వెంకటేశ్వర్లు, పంచాయితీ కార్యదర్శి సతీష్, జయంతి, అశోక్, వర్మ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు అల్పాహారం అందించిన ఉపాధ్యాయులు

**తిరుమలగిరి, మార్చి20(మనం న్యూస్):** మండలంలోని జలాల్‌పురం గ్రామంలో 10వ తరగతి విద్యార్థులకు అందించే ఆల్పాహారం ఐదు రోజులుగా విద్యార్థులకు అందించలేదన్న విషయం ఆలస్యంగా తెలిసింది. ప్రభుత్వం పదవ తరగతి విద్యార్థులకు రోజు ఆల్పాహారం అందించడానికి రూ.15 ఒక్కొక్క విద్యార్థికి కేటాయించింది. పరీక్షలు అయిపోయేంతవరకు వీరికి ఆల్పాహారం అందించవలిసి ఉంది. అయితే ఈనెల 1వ తేది నుండి ఐదు రోజుల పాటు విద్యార్థులకు అందించవల్సిన ఆల్పహారాన్ని అందించకుండా అందించినట్లుగా రికార్డులలో రాసుకున్నారని విశ్వసనీయమ సమాచారం. ప్రధానోపాధ్యాయులు వారి తల్లి చనిపోవడంతో ఇంఛార్జి అప్పగించి వెళ్లిపోవడంతో ఇంఛార్జిగా ఉన్న ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆల్పాహారం అందించలేదని తెలిసింది. అలాగే పాఠశాలలోని కొందరు ఉపాధ్యాయులు విద్యార్థులను కఠినంగా దండిస్తున్నట్లు తెలిసింది. దీనిపై అధికారులు విచారణ జరిపి ఆల్పాహారం అందించని ఉపాధ్యాయులపైన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఆల్పాహారం అందించలేదనే విషయంపై ఎంఈఓ శాంతయ్యను వివరణ కోరగా ఒక్క రోజు మాత్రమే ఆల్పాహారం అందించలేదని చెప్పారు.



## జనచైతన్య యాత్రను జయప్రదం చేయాలి

**గరిడేపల్లి,మార్చి21,మనంన్యూస్:** కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతాంగ వ్యతిరేఖ విధానాలకు వ్యతిరేఖంగా ఈనెల 17నుండి సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జన చైతన్య యాత్రను జయప్రదం చేయాలని, 25న హుజూర్‌నగర్‌కు జనచైతన్య యాత్ర చేరుకుంటుందని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం అన్నారు. మంగళవారం మండల పరిధిలోని అనుముల గూడెం గ్రామంలో జనచైతన్యయాత్ర గోడపత్రికను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.... మతం పేరుతో బీజేపీ దేశ వ్యాప్తంగా రాజకీయ విద్వేశాలు సష్టిస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రైవేట్ కార్పొరేట్ రంగాలకు దోచిపెడుతున్న వైనాన్ని నిరసిస్తూ సీపీఎం పార్టీ జనచైతన్య యాత్రను చేపట్టిందన్నారు. ప్రతి కార్యకర్త ఈ యాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల మురళి, శంభయ్య, వెంకన్న, భద్రయ్య, గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు.



## ఈనెల 25 నుండి సీపీఐ ప్రజాపోరు యాత్ర

**హుజూర్‌నగర్,మార్చి21, మనంన్యూస్:** ఈనెల 25 నుండి సీపీఐ పార్టీ ఆద్వర్యంలో ప్రజాపోరు యాత్ర నిర్వహిస్తున్నట్లు ఈ యాత్ర ద్వారా ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కరించే విధంగా పోరాడుతామని సీపీఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు గన్నా చంద్రశేఖర్ తెలిపారు. మంగళవార ం స్థానిక సీపీఐ కార్యాలయంలో జరిగిన ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ... కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిన హామీలన్ని నేరవేర్చకుండా ఇబ్బందుల పాలు చేస్తుందని కేంద్రప్రభుత్వ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో అన్ని గ్రామాల్లో అమలు చేసేందుకు సీపీఐ పోరాడుతుందన్నారు. ఏప్రిల్ 14న ప్రజాపోరు యాత్ర హుజూర్‌నగర్‌కు చేరుకుంటుందని నియోజకవర్గ వ్యాప్తంగా సీపీఐ శ్రేణులు హజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, ఉస్తేల సృజన, జిల్లా కమిటీ సభ్యులు పాలకూరి బాబు, కంబాల శ్రీనివాస్, ధూళిపాల ధనుంజయ నాయుడు, పోకల వెంకటేశ్వర్లు, దేవరం మల్లిశ్వరి, నారాయణరెడ్డి, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, దొంతగాని సత్యనారాయణ, పున్నయ్య,రవి, రమేష్, కోటమ్మ తదితరులు పాల్గొన్నారు.



## జైభారత్ సామాజికి విప్లవ రణబేరి సదస్సును జయప్రదం చేయాలి

**జాజిరెడ్డిగూడెం, మార్చి20(మనం న్యూస్):** ఈనెల 26న సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో జరిగే జైభారత్ సామాజిక విప్లవ రణబేరి రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ఆసంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఖదిజ్జాసి, గుండు వెంకన్న, జైభారత్ సాహిత్య ప్రియులు, అంబేద్కర్ వాధి దడిపల్లి వెంకట్, అన్నారు. సోమవారం అర్వపల్లిలో ఈసభ కరపత్రాలు ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కుల స్థిరీకరణ వాదాన్ని బద్దలు కొడుతూ నికార్సైన కుల నిర్మూలన విప్లవ వాద సంస్థలుగా ఆవిర్బంచిన జైభారత్ ఎస్సీ పోరాట వేదిక జైభారత్ బీసీ పోరాట వేధిక జైభారత్ ఎస్టీ పోరాట వేదికలు ఐక్యవేధిక ఏర్పడి నిర్వహిస్తున్న రణబేరి జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు ఈదుల వీరపాపయ్య, పంది ధనంజనేయులు, దడిపెల్లి వెంకట్, పగిడిమర్రి రాజు, భద్రబోయిన సోమనర్సర్య, మామిడి రవి, మాచర్ల రవి, తదితరులు పాల్గొన్నారు.



# యాదగిరిగుట్ట పట్టణ బస్టాండ్ తరలిస్తే వందలాది మంది ఉపాధి కోల్పోతారు

**– మా సమస్యల పరిష్కారానికి కృషి చేయండి – ప్రముఖులకు వినతి పత్రం అందజేత**

**యాదగిరిగుట్ట, మార్చి 21 (మనం న్యూస్):** యాదగిరిగుట్ట పట్టణ బస్టాండును యథావిధిగా కొనసాగించాలని మంగళవారం భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం,బిఎస్ పి రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మల్లురవి, క్యూ న్యూస్ ప్రొప్రైటర్ తీన్మార్ మల్లన్న లను కలిసి యాదగిరిగుట్ట పట్టణ బస్టాండ్ ను రాష్ట్ర ప్రభుత్వం అనాలోచితంగా తరలించే ప్రయత్నం చేస్తున్నారని, పట్టణ బస్టాండ్ ఆధారంగా ప్రత్యక్షంగా పరోక్షంగా వందలాది కుటుంబాలు ఉపాధి పొందుతూ కుటుంబ పోషణ కొనసాగిస్తున్నారని తెలియజేశారు. ప్రతిరోజు ప్రయాణం చేసే విద్యార్థులకు, యువకులకు, ఉద్యోగులకు ముఖ్యంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు సౌకర్యంగా పట్టణ నడిబొడ్డున పట్టణ బస్టాండ్ ఉందని అలాంటి బస్టాండ్ తరలిస్తే పట్టణం నిరూపయంగా మారే అవకాశం ఉందని వారికి తెలిపారు. గత 360 రోజులుగా కొండపైకి ఆటోలను అనుమతించాలని ఆందోళన చేస్తున్న ఆటో కార్మికుల సమస్యను పరిష్కరించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని 300 కుటుంబాలు ఉపాధి లేక రోడ్డున పడి ఏడుస్తున్నారని అన్నారు. దేవాలయ అవుట్సోర్సింగ్ ఉద్యోగాలలో స్థానిక నిరుద్యోగ యువత కాకుండా ఇతరులకు ఇచ్చి స్థానిక నిరుద్యోగులను మోసం చేశారన్నారు. దేవాలయ పున నిర్మాణంలో భాగంగా తీసివేసిన భక్తుల వసతి గదుల బదులుగా నూతనంగా ఎలాంటి వసతి గదుల నిర్మాణం చేయలేదని సరైన వసతి సౌకర్యాలు లేక, మౌలిక సదుపాయాలు లేక భక్తులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న ఈవో గీత రిటైర్డ్ అయినప్పటికీ విధుల నుండి తొలగించకుండా కొనసాగిస్తున్నారని తక్షణమే ఈవోగా ఆమెను తొలగించి ఒక ఐఏఎస్ ఆఫీసర్ ను ఈవోగా నియమించాలని కోరారు. ఈ సమస్యల పైన అన్ని రాజకీయ పార్టీల ప్రజా సంఘాల ఆధ్వర్యంలో





ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని మా సమస్యల పరిష్కారానికి తమరు కృషి చేయాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు బబ్బూరి శ్రీధర్, సింగిల్ విండో వైస్ చైర్మన్ బిజెపి సీనియర్ నాయకులు రచ్చ శ్రీనివాస్ సిపిఎం మండల కార్యదర్శి బబ్బూరి పోశెట్టి, గుండ్లపల్లి శ్రీరామ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బట్టు సతీష్ రాజ్, ఎమ్మార్పీఎస్ జాతీయ పోలిట్ బ్యూరో సభ్యులు మంద శంకర్, బిజెపి పట్టణ అధ్యక్షులు భువనగిరి శ్యాంసుందర్, బండి అనిల్ కుమార్, బొజ్జ సాంబేష్ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ బంగారాన్ని నిజమైన బంగారం అని నమ్మించి మోసం చేసే అంతర్ రాష్ట్ర నిందితుల అరెస్టు

**– వీరి వద్ద నుండి 2 లక్షల రూపాయల నగదు**

**– ఐదు ఒరిజినల్ బంగారు బంతులు, నాలుగు సెల్ ఫోన్లు, 3 కేజీల బరువున్న – నకిలీ బంగారు గొలుసులు (హరం) స్వాదీనం**

**నల్లగొండ, మార్చి 21 (మనం ప్రతినిధి) :** అంగడి పేటకు చెందిన యమ్.దర్మరాజు మరియు 20-03-2023 రోజున పూరీ శేషయ్య కొండ మల్లపల్లి కి చెందిన వ్యక్తులు కొండమల్లపల్లి పీఎస్ లో నకిలీ బంగారు హారంని నిజమైన బంగారు హారం అని నమ్మించి మోసం చేసినా విషయం పైన మంగళవారం ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు మొదలు పెట్టగా నిందితులు రాజస్థాన్ రాష్ట్రం కి చెందిన వ్యక్తులు అయిన..

నిందితుల వివరాలు :

ఏ1. పంచారామ్ అలియాస్ పంచ్ సన్ ఆఫ్ సోనా అలియాస్ సోనాజీ, వయస్సు 57 సంవత్సరాలు, కులం వాగ్రి (ఎస్సీ), ఓసీసీపీ : ప్లాస్టిక్ ఫ్లవర్ వ్యాపారం మరియు కూలీ, రెసిడెన్స్ ఆఫ్ 252, వగ్రియోంక వాస్, బగల్భిం గ్రామం బిన్మల్ తహసిల్, జలోర్ జిల్లా, రాజస్థాన్ రాష్ట్రం.

ఏ2. గులాబ్ రామ్ సన్ ఆఫ్ బగారం, వయస్సు 43 సంవత్సరాలు, కులం వాగ్రి (ఎస్సీ), ఓసీసీపీ : ప్లాస్టిక్ ఫ్లవర్ వ్యాపారం మరియు కూలీ, రెసిడెన్స్ ఆఫ్ 288, వగ్రియోంక వాస్, నారద్రా గ్రామం షిర్గంజ్ తహసిల్, సిరోహి జిల్లా, రాజస్థాన్ రాష్ట్రం.

ఏ3. ఉమారం సన్ ఆఫ్ తేజారామ్ తేజాజీ, వయస్సు 40 సంవత్సరాలు, కులం వాగ్రి (ఎస్సీ), ఓసీసీపీ : ప్లాస్టిక్ ఫ్లవర్ వ్యాపారం మరియు కూలీ, రెసిడెన్స్ ఆఫ్ బిన్మల్ తహసిల్ యొక్క తవాబ్ గ్రామం, జలోర్ జిల్లా, రాజస్థాన్ రాష్ట్రం.

₹కేసు వివరాలు₹ :-

వీరు రాజాస్థాన్ లో ప్లాస్టిక్ పూల వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తూ ఉండేవారు డబ్బులు సరిపోక నిందితులు అమాయక వ్యాపారులను లక్ష్యంగా చేసుకుని మోసం చేయాలనే ఉద్దేశంతో . తేది. 02-03-2023న నిందితులు అ1. పంచరం పంచ్ ట/గా సోనా సోనాజీ మరియు అ3. ఉమారం ట/గా తేజారామ్ తేజాజీ అంగడిపేట గ్రామంలోని ఎం. ధర్మరాజు కిరణం దుకాణాన్ని సందర్శించి వెండి నాణెం, బిళ్ళలను చూపించి కొనమని అడుగగా, కిరణం దుకాణ యజమాని వెండి నాణెం తీసుకోవడానికి నిరాకరించాడు. మళ్లీ 05-03-2023న నిందితులు అదే కిరణం దుకాణానికి వెళ్లి షాపు యజమాని ఎం. ధర్మరాజు , అతని భార్య అభినయకు గుంటూరు లో కూలి పనికి వెళ్లి బేస్మెట్టు తవ్వగా మాకు బంగారు హారం దొరికింది అని సుమారు కిలోన్నర బంగారు ఆభరణాన్ని (హారాం) చూపించారు.ముందుగా రెండు ఒరిజినల్ బంగారు బంతులను బంగారు హారాం నుండి తిసి ధర్మరాజు కి ఇవ్వగా, అతను తనకు తెలిసన కమ్మరి వద్ద బంగారు బంతులను చెక్ చేయగా అవి నిజమైన బంగారం అని చెప్పినాడు. తేది. 08-03-2023 న షాపు యజమాని ధర్మరాజు మొబైల్ నంబర్ కి నిందితులు ఫోన్ చేసి రూ. 3,00,000/-తో దేవరకొండకు రమ్మని తెలియజేసాడు, దానిపై ఎం. ధర్మరాజు సాయంత్రం సమయంలో తన భార్యతో కలిసి దేవరకొండకు వెళ్లగా అక్కడ నిందితులు నకిలీ బంగారం అప్పగించి, నిందితులు రూ. 3 లక్షల రూపాయలు తీసుకొని గుంటూరు జిల్లా బిసినేపల్లి గ్రామానికి వెళ్ళిపోతారు.

తరువాత మళ్ళీ రెండవ వ్యక్తి అయిన పూరీ శేషయ్య కొండ మల్లపల్లి లో బ్రాండ్ ఫ్యాక్టరీ గార్మెంట్ దుకాణాము వద్దకు తేది.20-03-2023న సుమారు 15.00 గంటల సమయంలో అ-2, అ1 మరియు అ-3 లతో కలిసి బంగారు గొలుసుతో శేషయ్య దుకాణానికి వెళ్లి మొదటి వ్యక్తికి చెప్పిన విదంగా చెప్పి సుమారు ఒకటిన్నర కేజీల బరువున్న నకిలీ బంగారు ఆభరణం (గొలుసు) ఇచ్చి రూ. 3,00,000 / -డబ్బులు అడిగాడు, శేషయ్య బంగారు గొలుసు తీసుకొని అది నకిలీదని తెలుసుకొని, వారి వివరాలు అడుగి, డబ్బు తీసుకువస్తానని చెప్పి వారిని దుకాణం లోనే కూర్చోబెట్టి కొండమల్లేపల్లి పోలీసులకు సమాచారం అందించగా పోలీస్ వారు వెళ్లి పట్టుకుని కేసు నమోదు చేసుకొని నిందితులను నేడు రిమాండ్ కి పంపనైంది . ఈ కేసుని చకచక్యంగా డియస్పీ దేవరకొండ నాగేశ్వర రావు గారి అద్వరయంలో ఛేదించిన సి.ఐ ఎస్.శ్రీనివాసులు ఎస్ఐ పి.వీరబాబు కొండమల్లేపల్లి ఎస్.ఐ కె.సతీష్ దేవరకొండ మరియు సిబ్బందిని జిల్లా యస్.పి గారు అభిందించినారు.



# పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

**– అదనపు కలెక్టర్**



**వేములపల్లి, మార్చి 21 (మనం న్యూస్) :** పాఠశాల నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ కుష్బూ గుప్తా అన్నారు. మంగళవారం మండలంలోని శెట్టిపాలెం, రావులపెంట ప్రాథమిక పాఠశాలలో జరిగే పనులను పరిశీలించారు. అదేవిధంగా త్రాగునీటి కొరకు ఏర్పాటు చేసిన ఫ్లాట్ ఫామ్ ను పూర్తి చేయాలని, ఎన్ఆర్ఈజీఎస్ పథకంలొ మంజూరైన మరుగుదొడ్లు వంటశాలలో ప్రహరీ గోడలు త్వరగా నిర్మించాలని ఆదేశించారు. నిర్మాణ పనులు పూర్తి చేసిన వారికి బిల్లులు వెంటనే అందజేస్తామని తెలిపారు. ఇంజనీర్ అధికారులు సంబంధించిన పనులను పరివేక్షిస్తూ నెల చివరి నాటికి రెండు పాఠశాలలు త్వరగా పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఈఓ బిక్షపతి, ఎంపీడీవో అజ్మీర దేవిక, మండల విద్యాధికారి ఎం బాలాజీ నాయక్, సర్పంచులు సుధాకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి ,ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య, శ్రీనివాసరెడ్డి ,రమేశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నాగార్జునసాగర్ నియోజకవర్గం ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే భగత్



**హాలియా, మార్చి 21 (మనం న్యూస్) :** ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రజలకు ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీ శోభకృత్ నామ సంవత్సరంలో ప్రజలందరికి శుభాలు చేకూరాలని ఆకాంక్షించారు. ఉగాది పండగను ఇంటిల్లిపాది ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి శ్రీ కేసీఆర్ గారి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం బంగారు తెలంగాణగా రూపుదిద్దుకుంటోందని, ఇప్పటికే సంక్షేమాభివృద్ధి కార్యక్రమాల అమలులో యావత్ దేశానికి తెలంగాణ మార్గదర్శంగా నిలుస్తోందని అన్నారు. దినదినాభివృద్ధి సాధిస్తూ, దేశంలో అగ్రగామిగా వెలుగొందుతున్న తెలంగాణ రాష్ట్రం ప్రస్తుత శ్రీ శోభకృత్ నామ సంవత్సరం లో మరింత ప్రగతి సాధించాలని, అన్ని వర్గాల ప్రజలు సుఖః సంతోషాలు, ఆనందోత్సాహాలతో ఉండాలని ఆకాంక్షించారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన దాసరి తిరుమలేష్



**మోత్కూరు, మార్చి 21 (మనం న్యూస్) :** మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని 6 వ వార్డ్ ఇందిరానగర్ కాలనీకి చెందిన జిట్ట బాలక్రిష్ణ (26) భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని రాయగిరి సమీపంలో ఆదివారం రైల్ కింద పడి మృతి చెందిన బాలకృష్ణ భౌతికాయనికి మంగళవారం ఇందిరానగర్ లో పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ఓదార్చి 5000 వేల రూపాయల ఆర్థిక సహాయం చేసిన జిల్లా ఎస్సి, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దాసరి తిరుమలేష్. ఈ కార్యక్రమంలో వారితోనే జిట్ట సోమయ్య, గడ్డం చెంద్రయ్య, కందుకూరి బిక్షం, దాసరి నరేష్, జిట్ట మహేందర్, దాసరి కనుకయ్య, గడ్డం స్వామి, కందుకూరి యాకులు, రామచెంద్రు, కొంగరి మల్లేష్, జిట్ట సాయి కుమార్, దాసరి నవీన్ కుమార్, లక్ష్మయ్య, మల్లేష్, మహేష్, నర్సయ్య, శ్రీను, తదితరులు గ్రామస్తులు ఉన్నారు.

# ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలి

**గరిడేపల్లి,మార్చి21,మనంన్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో మళ్ళీ అధికారంలోకి బీఆర్ఎస్ పార్టీ వస్తుందని కాంగ్రెస్, బీజేపీలను ప్రజలు నమ్మరని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గూగులోత్ కృష్ణనాయక్ అన్నారు.మండల కేంద్రంలో మంగళవారం బీఆర్ఎస్ మండల ముఖ్యనాయకులతో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.... బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలే మళ్ళీ బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయని కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఎన్ని జిమ్మిక్కులు చేసిన వారిని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. ఈనెల 27 నుండి హుజూర్‌నగర్ నియోజకవర్గంలో గరిడేపల్లి మండలం కేంద్రంలో జరగనున్న ఆత్మీయ సమ్మేళనంలో కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ పెండెం శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి, అరవింద్‌రెడ్డి, పార్థసారధి, వినోద, ముఖ్యనాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.






# కేసీఆర్ సార్.........ఒక్కసారి టికెట్ ఛాన్స్ ఇవ్వండి

## తెలంగాణ రాష్ట్ర మాజీ గిడ్డంగుల ఛైర్మన్ మందుల సామేలు

## నియోజకవర్గంలో పార్టీ కోసం పోరాడి, పార్టీని అభివృద్ధి చేశా

## తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారున్ని గుర్తించి టికెట్ ఇవ్వండి

**తుంగతుర్తి, మార్చి20(మనం న్యూస్):** తుంగతుర్తి మండల పరిధిలోని దేవునిగుట్ట తండాలో గుట్టమీద వెలసిన వెంకటేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణానికి తన వంతు సహాయంగా రూ. 10వేలు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో తుంగతుర్తి నియోజకవర్గం తరుపున నిలబడి అలుపెరగని కృషితో బీఆర్ఎస్ పార్టీని అభివృద్ధి పరిచి మీరిచ్చిన పదువులను స్వీకరించి మచ్చలేని నాయకునిగా ఉన్న నన్ను ఉద్యమకారునిగా గుర్తించి రానున్న అసెంబీ ఎన్నికల్లో ఒక సారి టికెట్ ఇవ్వాలని ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కోరారు. నియోజకవర్గంలో ఎక్కువ ప్రజా ప్రతినిదులను గెలిపించిన ఘనత నాది అన్నారు. గతంలో రెండుసార్లు ఎమ్మెల్యే టికెట్ వస్తుందని ఆశపడ్డానని తమరి కోరిక మేరకు విరమించుకొని పార్టీ అభివృద్ధిలో భాగస్వాములైనట్టు గుర్తు చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాకు రెండుసార్లు కార్పోరేషన్ ఇవ్వడం అనందకర విషయం అన్నారు. నియోజకవర్గంలో అత్యధికంగా మాదిగ సామాజికం ఉన్నందున ఉద్యమ కారునిగా కార్మికునిగా గుర్తించి ఈసారి తుంగతుర్తి అసెంబ్లీ టికెట్ ఇవ్వాలని కోరారు. టికెట్ ఇస్తే అత్యధిక మెజార్టీతో గెలుపొందుతానని ఆశాభావం వ్యక్తం చేశారు.



ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పూసపెల్లి బిక్షం, రవి, రాజు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# మద్యం వ్యాపారంలో స్కాంలకు పాల్పడి దేశ స్థాయిలో తెలంగాణ ఆత్మ గౌరవాన్ని మంటలో కలిపారు

**పెన్‌పహాడ్, మార్చి20(మనం న్యూస్):**
పెన్‌పహాడ్ మండలంలోని మహమ్మదాపురం , దుబ్బాతండా లాల్‌సింగ్ తండా గ్రామంలో కొనసాగింది. ఈసందర్భంగా పటేల్ రమేష్‌రెడ్డి మాట్లాడుతూ గత తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంగా ముఖ్యమంత్రి కల్వకుంట్ల, మంత్రి గుంటకండ్లల వైపల్యాలను ఎండ కట్టాడానికి మేము పాదయాత్ర చేస్తున్నామని తెలిపారు. సూర్యాపేట నుండి రెండుసార్లు గెలిచిన జగదీష్‌రెడ్డి ఏనాడైనా గ్రామాలకు వచ్చి సమస్యలను పరిశీలించి పరిష్కరించలేదన్నారు. మద్యం వ్యాపారంలో స్కాంలకు పాలుపడి దేశస్థాయిలో తెలుగు గౌరవాన్ని మంట కలిపిందన్నారు. ముఖ్యమంత్రి కూతురు లిక్కర్ వ్యాపారం, ముఖ్యమంత్రి కొడుకు లీకేజీ పేపర్ వ్యాపారం చేసి నేర సామ్రాజానికి తెరలేపారన్నారు. ఈకార్యక్రమంలో ముదిరెడ్డి రమణారెడ్డి, ఫరూక్‌నాయ ప్రవీణ్,



ఎంపీటీసీ కొండేటి పవన్, యాట ఉపేందర్, కుందిరి వెంకట్‌రెడ్డి, ఉప్పలయ్య, సైదులు, హరియ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ప్రభుత్వం పంట నష్ట పరిహారం అందించాలి



**తిరుమలగిరి, మార్చి24(మనం న్యూస్):** పంట నష్టం అంచనా వేసి పరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం తుంగతుర్తి మండల కేంద్రంలోని వివిఎన్ భవనంలో జరిగిన ఆపార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత మూడు రోజుల నుండి అకాల వర్షం కారణంగా వడగళ్లతో కురిసిన వర్షంతో పంటలు తీవ్రమైన దెబ్బ తినడం వల్ల రైతులు నిరాశకు గురయ్యారని ప్రభుత్వం అధికారులను నష్టపోయిన దగ్గరికి తోటి పంట నష్టం అంచనా వేసి నష్టపరిమారం చెల్లించాలని అన్నారు. రైతు ఆరుగాలం కష్టం చేసి తీరా చేతికొచ్చే సమయానికి పంట త్రీవంగా దెబ్బతినడం వల్ల రైతు ఆత్మసైర్యాన్ని కోల్పోయి దిక్కుతోచనిపరిస్థితులలో ఉన్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులను ఆదుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు ఓరుగంటి అంతయ్య, జోగునూరి దేవరాజు, చింతకుంట్ల సుశీల, రమేష్, వెంకటయ్య, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## విశ్వశాంతి స్కూల్లో బిజెఆర్ వెల్ఫేర్ సొసైటీ ముఖ్య సమావేశం



**సత్తుపల్లి టౌన్, మార్చి 21 ( మనం న్యూస్ ):**
సత్తుపల్లి స్థానిక విశ్వ శాంతి స్కూల్లో ఆవరణంలో ఈరోజు బిజెఆర్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశం లో రానున్న కాలంలో తీసుకోవలసిన నిర్ణయాలను జగ్జీవన్ రామ్ విగ్రహ పరిరక్షణకు మరియు జయంతికి సంబంధించిన ముఖ్యమైన విషయాలను చర్చించడం జరిగింది ఈ కార్యక్రమంలో సంఘ బాధ్యులు ఇడుపులపాటీ వెంకటేశ్వరరావు (ఐ.వీ) నల్లంటి నర్సయ్య,నవకుమర్, శ్రీనివాసరావు, అర్జున రావు, శివకృష్ణ,అశోక్ రాజా తదితరులు పాల్గొన్నారు.

## మధిర నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేస్తామీరు దీవిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తాను

### బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బొమ్మరి రామ్మూర్తిలి

**ఎర్రుపాలెం, మార్చ్ 21 ( మనం న్యూస్):** బీఆర్ఎస్ రాష్ట్ర పార్టీ నాయకులు, మధిర నియోజకవర్గ మాజీ ఇన్చార్జి బొమ్మెర రాంమ్మూర్తి ఎర్రుపాలెం మండలంలో మంగళవారం పర్యటించారు అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుడిగా, బీఆర్ఎస్ పార్టీని ఈ మధిర నియోజకవర్గంలో బలోపేతం చేసిన నాయకుడిగా ప్రతి ఒక్కరి గుండెల్లో చెరగని ముద్ర పడ్డదని,ఈ నియోజకవర్గ ప్రజల ఆశలను,అకాంక్షలను తీర్చేదాక అలుపెరుగని పోరాటం చేస్తూనే ఉంటాని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఈ 9 ఏండ్లలోనే కనీ..వినీ ఎరగని రీతిలో గొప్ప అభివృద్ధి సాదించిందని తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రిగా కేసీఆర్ గారు తీసుకున్న ఎన్నో అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు ఈ దేశానికే ఆదర్శమైనవని తెలియజేసారు.మధిర నియోజకవర్గం ఆశించినంతగా అభివృద్ధి జరగక పోవడానికి ఇక్కడ అదికార పక్ష ఎంమ్మెల్యే లేకపోవడమే కారణమన్నారు.ఈసారి ఎన్నికల్లో మధిర ఎమ్మెల్యే సీటు బీఆర్ఎస్ పార్టీ 100% గెలుస్తుందని ధీమా వ్యక్తం చేసారు.ఒక్క అవకాశం ఇస్తే మధిర అభివృద్ధి ఎలా ఉంటుందో చేసి చూపిస్తానని మధిర నియోజక వర్గ ప్రజలను కోరారు.ఈ ప్రాంతంలో పార్టీకి ఆద్యుడినై,ఎన్నో త్యాగాలు చేసిన ఉద్యమ కారుడిగా కేసీఆర్ నాకే అవశం ఇస్తారని ఆశాబావం వ్యక్తంచేసారు.కానీ పూజ్యులు కేసీఆర్ మాటను జవదాటనని ఎవరికి సీట్ వచ్చిన గెలుపు కోసం శక్తి వంచన లేకుండా పోరాడుతానని తెలిపారు.సీఎం కేసీఆర్ ప్రతి గ్రామాల్లో చేసిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలే బిఆర్ఎస్ పార్టీ గెలుపుకు శ్రీరామరక్ష అని తెలిపారు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సీఎం కేసీఆర్ వెంట ఉండి కష్టపడి పనిచేసి మూడవసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ ని చేద్దామని ప్రజలకు విజప్తి చేసారు.